ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
CELEBRATING 11TH YEAR ANNIVERSARY
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 117 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శుక్రవారం 2 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :117 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | FRI 2 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## పెన్ పవర్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీ పరమేశ్వరానందగిరి స్వామీజీ చేతుల మీదుగా కార్యక్రమం





**విశాఖపట్నం, పెన్ పవర్, జనవరి 01 :** పెన్ పవర్ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం శ్రీ పరమేశ్వరానందగిరి స్వామీజీ తమ ఆశ్రమంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామీజీ మాట్లాడుతూ, అనతి కాలంలోనే పెన్ పవర్ పత్రిక పాఠకుల విశేష ఆదరణను సంపాదించుకోవడం అభినందనీయమని అన్నారు. నిజాలను నిర్భయంగా, నిస్సంకోచంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో పెన్ పవర్ తన ప్రత్యేకతను చాటుకుంటోందని స్వామీజీ ప్రశంసించారు. సమాజానికి అద్దంలా నిలిచే వార్తా కథనాలతో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతున్న పెన్ పవర్ పాత్ర ప్రశంసనీయం అని పేర్కొన్నారు. 2026 నూతన సంవత్సరంలో పెన్ పవర్ పత్రిక మరింత అభివృద్ధి చెందాలని, పాఠకుల విశ్వాసాన్ని ఇంకా బలంగా సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సంపాదక బృందానికి, పాత్రికేయులకు స్వామీజీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు... కేసీఆర్ విమర్శలు దుర్మార్గం

- తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఫైర్
- కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు దుర్మార్గమైనవని వ్యాఖ్య
- కేసీఆర్‌కు నచ్చితే ఎంత, నచ్చకపోతే ఎంత అంటూ ఫైర్
- చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం మొదలైందన్న ఆనం
- ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీ ఆర్ పై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిం చారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని, అవి దుర్మార్గమైనవని మండిపడ్డారు. గురువారం నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, కేసీఆర్ వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు అని ప్రపంచమంతా కీర్తిస్తోంది. అలాంటిది... కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుపోతే ఎంత?" అంటూ ఆనం మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో సుపరిపాలన అందిస్తున్నామని, దీన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని, కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రామరాజ్యం ప్రారంభమైందని అన్నారు. తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇంతటి సుపరిపాలన చూడలేదని, కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

**కేసీఆర్ ఏమన్నారంటే...!**

ఇటీవల బీఆర్ఎస్ నేతలతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీఆర్, తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూనే.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా, పెట్టుబడుల ఆకర్షణ కోసం నిర్వహించే సదస్సులు, చేసుకునే అవగాహన ఒప్పందాల (ఎంవోయూ) విషయంలో చంద్రబాబు అనుసరించిన వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు బిజినెస్ మీట్‌లు పెట్టడం, ఎంవోయూలు చేసుకోవడం సహజం. కానీ, గ్లోబల్ సమ్మిట్ పేరుతో దీనికి అనవసరమైన హైప్ క్రియేట్ చేయడం దేనికి? ఈ హైప్ కల్చర్‌కు ఆద్యుడు చంద్రబాబే కదా?" అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత ఏపీ సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు కుదిరిన ఒప్పందాలపై కేసీఆర్ ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు చెప్పిన లెక్కల

వివరాలు 2లో..

## కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి

యూనస్ సర్కార్‌పై షేక్ హసీనా ఫైర్



- మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వంపై షేక్ హసీనా తీవ్ర ఆరోపణలు
- అవినీతి, స్వార్థంతో దేశాన్ని చీకట్లోకి నెడుతున్నారని విమర్శ
- దేశాన్ని కాపాడేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపు
- ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని ఆవేదన
- కొత్త ఏడాదిలో నిర్ణయాత్మక ఫలితం చూస్తామని ధీమా

వివరాలు 2లో..

## కొత్త సంవత్సరంలో బిగ్ షాక్.. రూ. 111 పెరిగిన సిలిండర్ ధర

- 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను పెంచిన చమురు కంపెనీలు
- గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ ధర యథాతథం
- భారీగా తగ్గిన విమాన జెట్ ఫ్యూయల్ ధర



**పెన్ పవర్ డెస్క్:** నూతన సంవత్సరంలో దేశీయ హోటళ్లు, రెస్టారెంట్లు, సర్వీస్ ఆపరేటర్లకు చమురు కంపెనీలు షాక్ ఇచ్చాయి. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను రూ.111 పెంచాయి. అయితే, ఈ పెరుగుదల

వివరాలు 2లో..

## ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త... వాహనదారులకు భారీ ఊరట

- కార్లు, జీపులు, వ్యాన్ల ఫాస్టాగ్‌లకు కేవైసీ ప్రక్రియను రద్దు చేసిన ఎన్ హెచ్‌ఏఐ
- ఫిబ్రవరి 1నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు
- ఫిర్యాదులు వస్తే తప్ప పాత ఫాస్టాగ్‌లకు కూడా కేవైవీ అవసరం లేదన్న సంస్థ
- యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్‌తో వివరాల వెరిఫికేషన్
- ఫాస్టాగ్ జారీ చేసే బ్యాంకులకే పూర్తిస్థాయి ధృవీకరణ బాధ్యత

వివరాలు 2లో..



## దేశం అందరిదీ.. కులమతాలకు అతీతంగా ఉండాలి

- సామాజిక సామరస్యంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు
- దేశం అందరిదని కులమతాలకు అతీతంగా ఉండాలని పిలుపు
- భగవత్ వ్యాఖ్యలను స్వాగతించిన బీజేపీ, శివసేన నేతలు
- డెహ్రాడూన్ ఘటన నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న వ్యాఖ్యలు

వివరాలు 2లో..



## అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్..

తొలి రైలు పరుగులు పెట్టేది ఈ రూట్‌లోనే..!



- గువాహటి-కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు
- త్వరలోనే జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- మొత్తం 16 కోచ్‌లు.. 823 మంది ప్రయాణించేలా ఏర్పాట్లు
- 3 ఏసీ టికెట్ ధర సుమారు రూ. 2,300గా నిర్ణయం

**పెన్ పవర్ డెస్క్:** దేశంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పరుగులకు సిద్ధమైంది. ఈ రైలుకు సంబంధించిన తొలి రూట్‌ను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు అధికారికంగా ప్రకటించారు. అస్సాంలోని గువాహటి నుంచి పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు నడవనుందని

వివరాలు 2లో..

## ఆ 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు... ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ నిషిద్ధ జాబితా నుంచి 5 రకాల భూముల తొలగింపు
- ప్రైవేట్ పట్టా భూములను జాబితా నుంచి పూర్తిగా తొలగిస్తూ మంత్రి అనగాని తొలి సంతకం
- మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమరయోధుల భూములకు కూడా విముక్తి
- జనవరి 2 నుంచి ఇంటింటికీ కొత్త పాస్‌బుక్‌ల పంపిణీకి శ్రీకారం
- భూ అక్రమాల నివారణకు ప్రత్యేక యాప్ తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటన

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు, భూ యజమానులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరంలో కీలకమైన శుభవార్త అందించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లకు తీవ్ర ఆటంకంగా మారిన 22ఏ నిషిద్ధ జాబితా నుంచి 5 రకాల భూములను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం

వివరాలు 2లో..



## ఎయిర్ ఇండియా పైలట్లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు



- భద్రతా లోపాలున్నా విమానాలు నడిపిన పైలట్లు
- రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం
- వరుస సాంకేతిక లోపాలతో ఎయిర్ ఇండియా సతమతం

**పెన్ పవర్ డెస్క్:** భద్రతా ప్రమాణాల ఉల్లంఘనపై ఎయిర్ ఇండియా కాక్‌పిట్ సిబ్బందికి విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ–టోక్యో మధ్య నడిచిన విమానాల్లో భద్రతా లోపాలు, నిబంధనల అతిక్రమణ ఉన్నా.. వాటిని పట్టించుకోకుండా విమానాలను నడిపినందుకు ఈ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని

వివరాలు 2లో..

## 2025లో పెరిగిన తిరుమల శ్రీవారి లడ్డూల అమ్మకం...

డిసెంబరు 27న రికార్డు స్థాయిలో విక్రయాలు



- 2025లో రికార్డు స్థాయిలో శ్రీవారి లడ్డూల విక్రయాలు
- మొత్తం 13.52 కోట్ల లడ్డూలను విక్రయించిన టీటీడీ
- 2024తో పోలిస్తే 1.37 కోట్ల లడ్డూలు అదనం
- భక్తుల రద్దీ, నాణ్యతపై నమ్మకమే అమ్మకాలు పెరగడానికి కారణం

**పెన్ పవర్ డెస్క్:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాల్లో 2025వ సంవత్సరం సరికొత్త రికార్డును నెలకొల్పింది. 2025లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మొత్తం 13.52 కోట్ల లడ్డూలను భక్తులకు విక్రయించింది. 2024లో విక్రయించిన 12.15 కోట్ల

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రీ ఎంట్రీ ఏ పార్టీ నుంచి?

వైసీపీ టిక్కెట్ కు మళ్లీ డిమాండ్ పెరిగే అవకాశం కనిపిస్తుంది. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే గురునాథ రెడ్డి తిరిగి రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. తమ కుటుంబం తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవుతుందని, వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేస్తామని గురునాథ రెడ్డి ప్రకటించడం ఇప్పుడు అనంతపురం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాజకీయాల్లోకి తిరిగి రీ ఎంట్రీకి ఆయన సిద్ధమవుతున్నట్లే కనిపిస్తుంది. గత కొన్ని దఫాలుగా పోటీకి దూరంగా ఉన్న గురునాథ రెడ్డి ఈ సారి మాత్రం పోటీకి సిద్ధమవుతున్నారు.

**వైఎస్ హయాంలో...**

రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుంచి బి. గురునాథరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన తన సోదరుడు బి. నారాయణ రెడ్డి అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2009లో అనంతపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి తొలిసారి శాసనసభకు ఎన్నికయ్యాడు. బి.గురునాథరెడ్డి వై.యస్. రాజశేఖరరెడ్డి కి అనుంగు శిష్యుడిగా పేరుపొందారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం 2012లో ఎమ్మెల్యేగా పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీని విడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు.

**వైసీపీ నుంచేనా...మరి ఇంకా ఏదైనా?**

తర్వాత 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో గురునాథరెడ్డి వైసీపీ తరపున పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన 2014లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయాడు, ఆయన అనంతరం వైఎస్సార్‌సీపీ సీజీసీ సభ్యుడిగా నియమితుడయ్యారు. గురునాథరెడ్డి 2017 నవంబర్ 30న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. అయితే టీడీపీలో తనకు తిరిగి ప్రాధాన్యత లభించకపోవడంతో గురునాథరెడ్డి అనంతరం 2018లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అయితే 2019, 2024 లో ఆయనకు వైసీపీ టిక్కెట్ దక్కలేదు. దీంతో ఈసారి ఆయన ఏ పార్టీ నుంచి ఎన్నికల బరిలోకి దిగుతారన్నది ఆసక్తికరంగా మారింది.

# దేశం అందరిదీ.. కులమతాలకు అతీతంగా ఉండాలి

సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజిల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ.. భారత్‌లో నివసిస్తూ 'వందేమాతరం' అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల దృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాతృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్‌సీ కూడా భగవత్ పిలుపును స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికల వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరిపైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.

# కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా.. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర సందేశంలో భాగంగా గురువారం ఆమె స్పందిస్తూ... తీవ్ర అవినీతి, అసత్యాలు, స్వప్రయోజనాలతో ప్రస్తుత పాలకులు దేశాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో షేక్ హసీనా సందేశాన్ని పంచుకుంది. "దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్న వారి ముసుగులు, దుర్మార్గపు ముఖాలు ఇప్పటికే ప్రజల ముందు బట్టబయలయ్యాయి. చట్టవిరుద్ధంగా అధికారాన్ని చేజిక్కించుకున్న వారు, మిమ్మల్ని బందీలుగా పట్టుకుని అంతులేని అవినీతి, అబద్ధాలతో దేశాన్ని ఎలా చీకట్లోకి నెట్టారో మీరంతా చూశారు" అని హసీనా పేర్కొన్నారు. ప్రస్తుత పాలకుల వల్ల ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ అంటే ఒక భయంగా మారిందని, అందుకే ఏ దేశం కూడా బంగ్లాదేశ్‌ను, దాని ప్రజలను గౌరవంగా చూడటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడిదారులు, దాతృత్వ సంస్థలు ఎదుర్కొంటున్న అభద్రత, దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వివరించారు. "మతం, వర్ణం, వర్గం, వృత్తి, జాతి అనే తేడా లేకుండా ఈ దేశం నిజంగా ప్రజలందరిదీ కావాలన్నదే నా కల, జీవితకాల పోరాట ఆకాంక్ష. కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సామరస్యం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలి" అని హసీనా ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ప్రపంచ వేదికపై దేశానికి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడానికి అవిశ్రాంతంగా పనిచేసిందని, కానీ ఇప్పుడు బంగ్లాదేశ్ ప్రత్యేక గుర్తింపు, పాకిస్థాన్ కు వ్యతిరేకంగా 1971 విమోచన యుద్ధ వారసత్వం ప్రశ్నార్థకంగా మారాయని ఆమె ఆవేదన చెందారు. "ఈ చీకటి ప్రయాణం నుంచి దేశాన్ని కాపాడేందుకు మనమందరం ఏకం కావాలి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రతిజ్ఞ చేద్దాం. ప్రజలు ఈ కష్టాలను ఎక్కువ కాలం కొనసాగనివ్వరని నేను గట్టిగా నమ్ముతున్నాను. కొత్త సంవత్సరంలోనే దీనికి ఒక నిర్ణయాత్మక ఫలితాన్ని చూస్తాం" అని షేక్ హసీనా ధీమా వ్యక్తం చేశారు. గతానుభవాలను గుర్తుచేస్తూ, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలు భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఏకతాటిపై నిలిచారని ఆమె అన్నారు.

# ఎయిర్ ఇండియా పైలట్లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు

- మొదటి పేజి తరువాయి

ఆదేశించింది. ముఖ్యంగా ఢిల్లీ నుంచి టోక్యో వెళ్లిన ఞ×-357, తిరుగు ప్రయాణంలో టోక్యో నుంచి ఢిల్లీ వచ్చిన ఞ×-358 విమానాల నిర్వహణలో లోపాలు జరిగినట్లు డీజీసీఏ గుర్తించింది. ఈ విమానాలకు సంబంధించిన 'మినిమమ్ ఎక్విప్‌మెంట్ లిస్ట్ (వీజుూ)' నిబంధనలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఇది కేవలం ఒక్కసారి జరిగిన పొరపాటు కాదని, గతంలోనూ వేరే సెక్టార్లలో ఇలాంటి ఉల్లంఘనలే జరిగాయని డీజీసీఏ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, సివిల్ ఏవియేషన్ నిబంధనల ప్రకారం.. బాధ్యులైన పైలట్లపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని ప్రశ్నించింది. మరోవైపు గత నెలలో ఢిల్లీ-ముంబై విమానం (ఞ×జ 887) ఇంజిన్ సమస్యతో వెనక్కి వచ్చిన ఘటనపైనా డీజీసీఏ విచారణ జరుపుతోంది. ఆ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే రెండో ఇంజిన్‌లో ఆయిల్ ప్రెజర్ జీరోకి పడిపోవడంతో పైలట్లు వెంటనే ఆ ఇంజిన్‌ను షట్ డౌన్ చేసి ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానాల్లో వరుసగా సాంకేతిక లోపాలు తలెత్తుతున్నా వాటిని నడపడంపై డీజీసీఏ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ ఘటనలన్నింటిపైనా డైరెక్టర్ ఎయిర్ సేఫ్టీ పర్యవేక్షణలో లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

# ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త... వాహనదారులకు భారీ ఊరట

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్లు, జీపులు, వ్యాన్‌లకు సంబంధించిన ఫాస్టాగ్‌ల కోసం 'నో యువర్ వెహికల్' (ఖ్ఎ) ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (చీనాూ×) గురువారం ప్రకటించింది. ఈ కొత్త నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయంతో లక్షలాది మంది వాహనదారులకు పెద్ద ఊరట లభించనుంది. ఫాస్టాగ్ యాక్టివేట్ అయిన తర్వాత కేవైవీ పేరుతో ఎదురవుతున్న ఇబ్బందులు, జాప్యాన్ని నివారించేందుకే ఈ సంస్కరణ తీసుకొచ్చినట్లు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు ఉన్నప్పటికీ, కేవైవీ అప్‌డేట్ కాలేదన్న కారణంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, తాజా నిర్ణయంతో ఆ సమస్యలు తొలగిపోతాయని పేర్కొంది. కొత్త ఫాస్టాగ్‌లకే కాకుండా, ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్‌లకు కూడా ఈ మినహాయింపు వర్తిస్తుంది. అయితే, ఫాస్టాగ్ దుర్వినియోగం, తప్పుగా జారీ చేయడం వంటి నిర్దిష్ట ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కేవైవీ అవసరమవుతుందని చీనాూ× స్పష్టం చేసింది. ఎలాంటి ఫిర్యాదులు

లేని పాత ఫాస్టాగ్‌లకు కేవైవీ తప్పనిసరి కాదు. వినియోగదారులకు ప్రక్రియను సులభతరం చేస్తూనే, వ్యవస్థలో పారదర్శకత, కచ్చితత్వాన్ని పెంచేందుకు చీనాూ× చర్యలు చేపట్టింది. ఇకపై ఫాస్టాగ్ యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్ నుంచి వాహన వివరాలను ధృవీకరించుకోవాలని బ్యాంకులకు కఠిన నిబంధనలు విధించింది. ఒకవేళ వాహన్ పోర్టల్‌లో వివరాలు లేకపోతే, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (=జ) ద్వారా సరిచూసుకున్న తర్వాతే ఫాస్టాగ్‌ను యాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో విక్రయించే ఫాస్టాగ్‌లకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. ఈ మార్పులతో వెరిఫికేషన్ బాధ్యత పూర్తిగా బ్యాంకులపైనే ఉంటుందని, వినియోగదారులకు ఇబ్బందులు లేని ప్రయాణ అనుభవాన్ని అందించడమే లక్ష్యమని చీనాూ× తెలిపింది.

# 2025లో పెరిగిన తిరుమల శ్రీవారి లడ్డూల అమ్మకం...

- మొదటి పేజి తరువాయి

లడ్డూలతో పోలిస్తే ఇది సుమారు 1.37 కోట్లు అధికం కావడం విశేషం.

2025లో లడ్డూల అమ్మకాల్లో దాదాపు పది శాతం వృద్ధి నమోదైంది. అంతేకాకుండా, డిసెంబర్ 27వ తేదీన ఒక్కరోజే ఏకంగా 5.13 లక్షల లడ్డూలు విక్రయించి టీటీడీ మరో రికార్డు సృష్టించింది. ఏడాది పొడవునా భక్తుల రద్దీ గణనీయంగా పెరగడం, ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనం వంటి ప్రత్యేక పర్వదినాలు, బ్రహ్మోత్సవాలు, సెలవు రోజుల్లో భక్తులు భారీగా తరలిరావడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తుల్లో ఉన్న అచంచల విశ్వాసం, పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా టీటీడీ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 3.5 లక్షల నుంచి 4 లక్షలకు పెంచడం వంటి చర్యలు కూడా అమ్మకాలు పెరగడానికి దోహదపడ్డాయి. గతేడాది జులై నెలలో ఏకంగా రూ.62.2 కోట్ల విలువైన లడ్డూలు అమ్ముడవడం కూడా ఈ ఏడాది రికార్డులో కీలక పాత్ర పోషించింది.

## ఆ 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు...

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

తన శాఖలో తొలి సంతకం చేశారు. మంత్రి ఆదేశాల ప్రకారం, ప్రైవేట్ పట్టా భూములను 22ఏ జాబితా నుంచి సంపూర్ణంగా తొలగించారు. ఈ భూములకు సంబంధించి ఎవరైనా దరఖాస్తు చేసినా లేదా చేయకపోయినా, అధికారులే సుమోటోగా చర్యలు తీసుకుని జాబితా నుంచి తొలగించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, సరైన పత్రాలు ఉన్న మాజీ, ప్రస్తుత సైనిక ఉద్యోగుల భూములతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల భూములను కూడా ఈ నిషిద్ధ జాబితా నుంచి మినహాయించాలని ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన భూములపై త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘం (జీవోఎం)లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, భూ యజమానుల హక్కులను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని వివరించారు. ఫ్రీహోల్డ్ భూములపై రెండు నెలల్లో సానుకూల నిర్ణయం తీసుకుంటామని, ఫిబ్రవరి నుంచి దీని అమలు ప్రారంభమవుతుందని

హామీ ఇచ్చారు. జనవరి 2 నుంచి ఇంటింటికీ వెళ్లి రైతులకు కొత్త పాస్‌బుక్‌లు అందజేయనున్నట్లు ప్రకటించారు. భూ అక్రమాలను అరికట్టేందుకు ఆధార్‌తో సర్వే నంబర్‌ను అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందని, దీని కోసం ప్రత్యేక యాప్‌ను కూడా తీసుకువస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. భూ వివాదాల్లో తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులకు, భూ యజమానులకు పెద్ద ఊరట లభించనుంది. భూ లావాదేవీలు ఇకపై సులభతరం అవుతాయని అంచనా వేస్తున్నారు.

# చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు... కేసీఆర్ విమర్శలు దుర్మార్గం

- మొదటి పేజి తరువాయి

ప్రకారం చూస్తే, ఈపాటికి ఆంధ్రప్రదేశ్‌కు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలి. కానీ కనీసం రూ.10 వేల కోట్లు కూడా రాలేదు" అని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే విశాఖలో జరిగిన ఓ పారిశ్రామిక సదస్సు గురించి కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు తొలిసారి సీఎంగా ఉన్నప్పుడు విశాఖలో జరిగిన సదస్సులో ఎంవోయూలపై ఎవరు సంతకాలు పెట్టారో తెలుసా? వంట మనుషులు! స్టార్ హోటళ్లలో పనిచేసే వంటవాళ్లు, సప్లై చేసేవాళ్లతో సంతకాలు పెట్టించారు" అంటూ వ్యాఖ్యానించారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల హామీలు ఇచ్చి, కనీస పెట్టుబడులు కూడా రాబట్టలేకపోయారని విమర్శించారు.

# అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్..

- మొదటి పేజి తరువాయి

ఆయన వెల్లడించారు. ఇప్పటికే ఈ రైలు టెస్టింగ్, సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ ఈ సర్వీసును జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. ఇటీవల కోటా-నాగ్దా సెక్షన్‌లో నిర్వహించిన ఫైనల్ ట్రయల్ రన్‌లో ఈ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో విజయవంతంగా దూసుకెళ్లింది. ఈ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉండగా.. ఇందులో 11 థర్డ్ ఏసీ, 4 సెకండ్ ఏసీ, ఒక ఫస్ట్ ఏసీ కోచ్ ఉన్నాయి. ఒకేసారి మొత్తం 823 మంది ప్రయాణించేలా దీనిని రూపొందించారు. వ్యాపారవేత్తలు, కుటుంబాలు, విద్యార్థులతో పాటు పర్యాటకులకు ఈ రాత్రిపూట ప్రయాణం (ఓవర్‌నైట్ జర్నీ) ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

టికెట్ ధరల విషయానికొస్తే.. ఆహారంతో కలిపి థర్డ్ ఏసీకి సుమారు రూ. 2,300, సెకండ్ ఏసీకి రూ. 3,000, ఫస్ట్ ఏసీకి రూ. 3,600గా ఉండనున్నట్లు సమాచారం.

ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ ఈ రైలును తీర్చిదిద్దారు. ఎర్గోనామిక్ బెర్తులు, ఆటోమేటిక్ డోర్లు, అత్యాధునిక లైటింగ్, శబ్దం రాకుండా ప్రత్యేక చర్యలు, కవచ్ యాంటీ కొలిజన్ సిస్టమ్ వంటి ఆధునిక హంగులు ఇందులో ఉన్నాయి. వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో కూడిన ఈ వందే భారత్ స్లీపర్.. రాత్రి ప్రయాణాల్లో ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుందని రైల్వే శాఖ తెలిపింది.

# నూతన సంవత్సరం వేళ గ్యాస్ సిలిండర్ షాక్.. రూ.111 పెరిగిన వాణిజ్య సిలిండర్

- మొదటి పేజి తరువాయి

గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌కు వర్తించదు. గృహ అవసరాల ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. తాజా సవరణతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.111 పెరిగి రూ.1,691.50కి చేరుకుంది. ముంబైలో రూ.1,531.50 నుంచి రూ.1,642.5కు, కోల్‌కతాలో రూ.1,684 నుంచి రూ.1,795కి, చెన్నైలో రూ.1,739.50 నుంచి రూ.1,849.50కి పెరిగింది. అదే సమయంలో విమానాల్లో వాడే ఇంధనం ఏటీఎఫ్ ధర భారీగా తగ్గింది. ఢిల్లీలో జెట్ ఇంధనం కిలో లీటర్‌కు రూ.7,353 తగ్గింది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పెన్ పవర్ క్యాలండర్ ఆవిష్కరించిన జడ్పీటిసి




**నాతవరం, పెన్ పవర్ (జనవరి 01) :** 2026 సంవత్సరం పెన్ పవర్ క్యాలండర్ ను గురువారం ఉదయం నాతవరం జడ్పీటిసి కరక సత్యన్నారాయణ ఆవిష్కరించారు. నూతన సంవత్సర వేడుకలలో బాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమన్నారు. పెన్ పవర్ పత్రిక నిష్పాక్షికంగా వార్తలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల పార్టీ అద్యక్షుడు నందిపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ మాదిగల సమస్యలపై మంద కృష్ణ మాదిగకు వినతి.



**చింతపల్లి పెన్ పవర్ జనవరి1:-** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను చింతపల్లి మండలం మహాజన సోషలిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుందూరు వెంకటరావు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న మాదిగలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చ జరిగింది. వారి వినతికి స్పందించిన మంద కృష్ణ మాదిగ, ఏజెన్సీ ప్రాంతంలోని మాదిగలకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమస్యలను సంబంధిత వేదికల్లో లేవనెత్తుతానని ఆయన భరోసా ఇచ్చారు.

# 87వ వార్డులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**-ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం**

**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,జనవరి 01 :** మహా విశాఖ నగర పాలక సంస్థ 87 వార్డు పరిధి వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం పాల్గొని వార్డ్ కుటుంబ సభ్యులు మరియు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గడిచిన ఎడారిలో వార్డ్ అభివృద్ధి కోసం జీవీఎంసీ నిధులు సుమారు 25 కోట్లు తీసుకురావడం జరిగిందని. ఈ నూతన ఏడాదిలో కూడా వార్డ్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, నూతన ఏడాదిలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బోట్టా ప్రకాష్, బిజెపి నాయకులు లక్కరాజు సోమరాజు, అగ్గాల సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ సూరిశెట్టి పెంటారావు, బెల్లంకొండ రాజన్ రాజు, డివి అప్పారావు,కర్రీ కన్నారావు, ప్రగడ దానయ్య, పావాడ వెంకటరమణమూర్తి,ద్రోణద్రి అప్పలనాయుడు, సిరసపల్లి బాబురావు, కణితి ఈశ్వరరావు,ఆనంద్ కుమార్,వై. భాస్కరరావు, జీవీ రమణ, జనసేన నాయకులు భాస్కర్ రావు, కర్రీ నరసింగరావు,డీవీ సూరిబాబు, బొడ్డ సన్యాసి,కె. అశోక్ వర్మ,కె. కనకసత్యం, మల్లా రాము,భాగ్య లక్ష్మి,కడుపుట్ల శ్రీను, పోతల కృష్ణ,వై. నాగేశ్వరరావు, జాన్ రమేష్, ఆదినారాయణ,కళ్యాణ్ చెక్రవర్తి,బొడ్డేటి దేముళ్ళు, సుందర్ సునీల్, సైకిల్ షాప్ రాజు,సూరిబాబు,గణేష్, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, శ్రీ కుంచమంబ కమిటీ సభ్యులు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బంది వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరు జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే,మర్యాదపూర్వకంగా కలసిన చింతపల్లి జెడ్పిటిసి





**చింతపల్లి పెన్ పవర్ జనవరి 1 :-**

చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య అధికారులకు నాయకులకు నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలుపుట కోసం గురువారం రోజున పాడేరులో రకంగా జిల్లా కలెక్టర్ ఎ.దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమల శ్రీ పూజ , అరకు పార్లమెంటు సభ్యులు శ గుమ్మ తనూజరాణి వినయ్ దంపతులను, పాడేరు శాసన సభ్యులు మత్యరాస విశ్వేశ్వర రాజు , మాజీ శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుళ్ళ భాగ్యలక్ష్మి అరకు మాజీ శాసనసభ్యులు శెట్టి ఫాల్గుణ లను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల రైతు విభాగం అధ్యక్షులు కేపరి రాంబాబు, యువ నాయకుడు పీసా అధ్యక్షులు కిట్లంగి కృష్ణ, సీనియర్ నాయకుడు చంటి పాల్గొన్నారు

## 51 వ వార్డు కళ్యాణ్ ఫంక్షన్ హాల్ లో ఆర్ వి ఆర్ యువసేన వారి ఆధ్వర్యంలో



**ఉత్తర పెన్ పవర్ జనవరి 1**

వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ జన్మదిన వేడుకలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గం సమానమేకర్త కె కె రాజు విచ్చేసి కేక్ కట్ చేసి అనంతరం ఈ కార్పొరేటర్ గా అనేక సేవలందిస్తూ నిరంతరం ప్రజలతో మమేకమైన కార్పొరేటర్ వెంకటరమణ కి అదేవిధంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలో కూడా ఈరోజు పార్టీ నమ్ముకొని స్థాయికి ఎదిగారు అని పోరియాడారు అంతేకాకుండా ఏ ప్రభుత్వంగానీ అదే విధంగా పార్టీ కార్యక్రమం నిర్వహించడంలో 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ సాటి లేరని చెప్పి తెలియజేశారు .అదేవిధంగా అనంతరం కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ మాట్లాడుతూ ఈరోజు మన కార్పొరేటర్ గా ఎన్నికైన సుమారుగా ఐదు సంవత్సరాలు కావస్తున్న నిత్యం మన ప్రజలు శ్రేయస్సు కోసం, పేద ప్రజల కోసం అలాగే ప్రజా సంక్షేమ ఫలాల్ని అలాగే వార్డ్ అభివృద్ధిలో భాగంగా విధంగా సుమారుగా 60 కోట్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది.మరిముఖ్యంగా డ్రైన్సు ,సిసి రోడ్లు, బిటి రోడ్లు, అలాగే సచివాలయాలు అలాగే జోనల్ ఆఫీసు కూడా ఎర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులందరూ సహాయ సహకారాలు అందించడం వలన ఇంత అభివృద్ధి చేయడానికి కారుకుల అధికారులందరికీ కూడా మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముఖ్యంగా 51వ వార్డు ప్రజలు చూపించే అభిమానం గౌరవం వలన ఈరోజు నేను ఈ యొక్క వార్డుని డెవలప్ చేయడం జరిగింది. ముఖ్యంగా వార్డు గ్రామాల సంఘాల ప్రెసిడెంట్లు సంఘ సభ్యులు అదేవిధంగా కుల సంఘం నాయకులు కమిటీ అదే విధంగా దేవాలయాలు కమిటీలు అలాగే ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాణాలు శ్రీనివాసరావు అనిల్ రాజు సాడి పద్మా రెడ్డి అల్లు శంకర్రావు ,వావిలపల్లి ప్రసాద్ బల్ల లక్ష్మణరావు గుండపు నాగేశ్వరరావు పాల్గొంటూ అలాగే 51వ వార్డు అధ్యక్షురాలు మెట్ట దమయంతి ,పేడాడ రమణ కుమారి ,62వ వార్డు ప్రెసిడెంట్ గణేష్ ,49వ వార్డు ప్రెసిడెంట్ అయినటి రవికుమార్ ,50వ వార్డు ప్రెసిడెంట్ వేణుగోపాలస్వామి ,55వ వార్డు ప్రెసిడెంట్ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు , విశాఖ నార్త్ ఐటీ వింగ్ టీం,51వ వార్డు నాయకులు అందరూ అదేవిధంగా వార్డు ప్రజలందరూ వచ్చి బర్తడే విషెస్ తెలియజేస్తూ అలాగే న్యూ ఇయర్ విషెస్ చెప్పడం కూడా జరిగింది.

## ఆంధ్ర రాష్ట్ర స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు కలిసిన టిడిపి శ్రేణులు



**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 01**

నూతన సంవత్సర సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది స్పీకర్ తో పాటు అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్ ని కూడా కలవడం జరిగిందని , ఈ కార్యక్రమంలో 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో 66వ తెలుగుదేశం పార్టీ నాయకులందరూ కూడా వెళ్లడం జరిగినది ఈ కార్యక్రమంలో 66 వార్డు తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు స్వర్ణపుడి సత్యనారాయణ 66 వార్డు మైనార్టీ నాయకులు ఆన్సర్ వల్లి అన్వర్ భాష మైనార్టీ నాయకులు సాలెహిన్ చోటు విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ అయినటువంటి స్వర్ణపుడి రాంబాయి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి రాము పూడి నాగేశ్వరరావు ముక్క గణేష్ రెడ్డి కూటమి నాయకులందరూ పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశామని ఒక ప్రకటనలో టిడిపి శ్రేణులు తెలియజేశారు .

## వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**విశాఖ పెన్ పవర్ జనవరి 1:**పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మళ్ల విజయ్ ప్రసాద్ హాజరై వేడుకలకు మరింత శోభను చేకూర్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సరాన్ని ఉత్సాహంగా స్వాగతించారు. కేక్ కట్ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సాహాలతో వేడుకలు కొనసాగాయి.

ఈ సందర్భంగా మళ్ల విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు పార్టీ పరిశీలకులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వార్డు కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## టిడిపి కార్యాలయం లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 01**

విశాఖ జిల్లా గాజువాక టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజక వర్గ ఏం ఎల్ ఏ పల్లా శ్రీనువాసరావు కి స్టీల్ టి ఎన్ టి యు సి నాయుకులు పాల్గొని నూతన సంవత్సరం పురస్కరించుకుని జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో గాజువాక సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనువాసరావు యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు విల్లా రామ్మోహన్ కుమార్ యూనియన్ నాయుకులు బలిరెడ్డి సత్యనారాయణ ,బడే చిన్నారావు ,జి అంజిబాబు ,కోన సోమి నాయుడు ,ఎస్ వి అప్పలరాజు ,వియ్యపు కొండబాబు ,ఎస్ రవికుమార్ ,పంచదార్ల పెంటరావు ,వియ్యపు అప్పలనాయుడు ,కొయ్య సింహాద్రి ,పల్లా సందీప్ పాల్గొన్నారు.

# ఎంపీ,ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నేతలు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 1:**2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పాడేరు శాసన సభ్యులు, అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, అరుకు ఎంపీ గుమ్మా తనూజ రాణి, పాడేరు మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిలను జీకే వీధి వైసీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల ఉపాధ్యక్షులు రీమల బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కంకిపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.



# 2026 నూతన సంవత్సరానికి జివిఎంసి విస్తృత అభివృద్ధి అజెండా

★ మేయర్ పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం:** 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ (జివిఎంసి) గత ఏడాది సాధించిన ప్రగతిని సమీక్షిస్తూ, రానున్న సంవత్సరానికి సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను మేయర్ పీలా శ్రీనివాసరావు వెల్లడించారు. నగరాభివృద్ధి, మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, పర్యావరణ పరిరక్షణలో జివిఎంసి కీలక పురోగతి సాధించిందని తెలిపారు.

2026 జనవరి 1 నుంచి జివిఎంసి పరిధిలో 8 జోన్లను 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరించి ప్రజలకు సేవలను మరింత దగ్గర చేయనున్నట్లు మేయర్ ప్రకటించారు. 2024–25, 2025–26 సంవత్సరాల్లో కలిపి వెయ్యికి పైగా అభివృద్ధి పనులు పూర్తిచేయగా, వందల కోట్ల రూపాయల వ్యయంతో రోడ్లు, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

యోగాంధ్ర2025, భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశం2025 వంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల్లో జివిఎంసి కీలక పాత్ర పోషించి విశాఖకు ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చిందన్నారు. అలాగే స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, భోగాపురం విమానాశ్రయ కనెక్టివిటీ రోడ్లు వంటి ప్రాజెక్టులు నగర భవిష్యత్ అవసరాలకు దోహదపడతాయని పేర్కొన్నారు.

నీటి సరఫరా, అమృత్ 2.0, 24×7 తాగునీటి పథకాలు, ఘన వ్యర్థాల నిర్వహణ, బయోమైనింగ్, పచ్చదనం పెంపు కార్యక్రమాల్లో జివిఎంసి గణనీయ పురోగతి సాధించిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్2024లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం, పీఆర్ఎస్ఐ జాతీయ అవార్డులు దక్కడం నగరానికి గర్వకారణమని తెలిపారు.

ప్లాస్టిక్ రహిత, పర్యావరణహిత, సుందర విశాఖ లక్ష్యంగా ప్రజల సహకారంతో 2026లో మరింత అభివృద్ధి సాధిస్తామని మేయర్ పేర్కొంటూ, ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, మీడియా, నగర ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సూపర్ స్టార్ మహేష్ బాబు 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

★ విశాఖలో ఘనంగా నిర్వహించిన అభిమాన సంఘం



**విశాఖపట్నం, పెన్ పవర్, జనవరి 01 :**ప్రముఖ సినీ హీరో, సూపర్ స్టార్ మహేష్ బాబు 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం విశాఖపట్నంలో ఘనంగా జరిగింది. గ్రేటర్ విశాఖ సిటీ వైడ్ కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మహేష్ బాబు ఫొటోలతో రూపొందించిన క్యాలెండర్‌ను ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాయత్రి ఫిలిమ్స్ అధినేత బత్తుల సతీష్ హాజరయ్యారు. మెలోడీ థియేటర్ యాజమాన్యం గౌరీ, పెన్ పవర్ అధినేత గంట్యాడ ఆనంద్, ఏజెంట్ గాలి రవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే గ్రేటర్ విశాఖ సిటీ వైడ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దప్పు రమణ, ప్రధాన కార్యదర్శి కాకి సోంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జోరిగల గణేష్ తదితరులు పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభిమాన హీరో మహేష్ బాబు పట్ల అభిమానంతో పాటు సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అభిమాన నటుడి ఫొటోలతో 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ముద్రించడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ పోలీస్ అధికారి కాశి, న్యూ కాలనీ చిన్న, కరాటే శ్రీను, దుబాయ్ ప్రసాద్, సరిపల్లి శంకర్, వల్లి శ్రీను, నమ్మి గణేష్, మదీనా, నర్సింగ్ రావు, కుమార్, ఫైనాన్స్ రెడ్డి, గోవింద్, బాబు, సెవెన్ హిల్స్ రాజు, కంచరపాలెం దక్క గోవింద్, రావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అభిమానులకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చింతపల్లి హాస్పటల్ లో అనారోగ్యంతో ఉన్న మహిళకు పింఛన్ అందజేత

★ హార్టికల్చర్ అసిస్టెంట్ మాణిక్యాలరావు



**చింతపల్లి పవర్ న్యూస్ జనవరి 1:-** విధుల పట్ల అంకితభావం పేదల పట్ల కరుణ కొత్తపాలెం హార్టికల్చర్ అసిస్టెంట్ మాణిక్యాలరావు,

అధికారం అంటే కేవలం కుర్చీలో కూర్చోవడం కాదు, ఆ పదవి ద్వారా సాటి మనిషికి సాయం చేయడమే అని నిరూపించారు. కొత్తపాలెం గ్రామ సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్ ఉగ్రంగి మాణిక్యాలరావు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక నిరుపేద మహిళకు, ఆయనే స్వయంగా చింతపల్లి ఆసుపత్రికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందించి, తన మానవత్వాన్ని చాటుకున్నారు.

కొత్తపాలెం పంచాయితీకి చెందిన ఒక మహిళ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నెల మొదటి రోజు కావడంతో పింఛన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, ఆమె ఆసుపత్రిలో ఉండటంతో సచివాలయానికి వచ్చే స్థితిలో లేదు. ఈ విషయాన్ని తెలుసుకున్న హార్టికల్చర్ అసిస్టెంట్ మాణిక్యాలరావు, ఆమె ఇబ్బందిని గుర్తించి మానవీయ కోణంలో స్పందించారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు పింఛన్ చేరాలనే లక్ష్యంతో, మాణిక్యాలరావు స్వయంగా చింతపల్లి ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించి, ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ పింఛన్ నగదును ఆమెకు అందజేశారు. ఆపద సమయంలో అధికారి స్వయంగా వచ్చి పింఛన్ అందించడంతో మహిళా లబ్ధిదారురాలు, ఆమె కుటుంబ సభ్యులు కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు.

# మండల కేంద్రంలో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




యుటిఎఫ్ మండల అధ్యక్షులు సమరెడ్డి రాజు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 01.**ముంచంగిపుట్టు మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు సమరెడ్డి రాజు అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారులు కోడా క్రిష్ణమూర్తి, త్రినాథరావు సంయుక్తంగా యుటిఎఫ్ 2026 దైనందిని క్యాలెండర్, స్టిక్కర్స్ జీవో బుక్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండలాధ్యక్షులు రాజు మాట్లాడుతూ.. ఈ ఏడది విద్యాశాఖకు మంచి ఫలితాలు రావాలని అదేవిధంగా విద్యారంగ సమస్యల పట్ల మరింత పోరాటాలు చేసి ఉపాధ్యాయులకు రావాల్సిన న్యాయబద్ధమైన డిఏలు, పెండింగ్ బకాయిలు, పిఆర్సి సాధన, టెట్ నుంచి మినహాయింపు, సిపిఎస్ రద్దు తదితర వాటిపై సమరశీల పోరాటాలు సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ ప్రధాన కార్యదర్శులు ఎస్ గోపి, కార్యవర్గం ఏ ధనుపతి, కే శ్రీనివాసమూర్తి, ఆర్ పుండరీ, కే సూర్యనారాయణ, కే.తిరుపతి రావు, కే. దాసయ్య, రంజిత్ జిల్లా కార్యదర్శి జి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 2 నుంచి 9 వరకు కొత్త పట్టాదార్ పాసుపుస్తకాల జారీ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 1:**గూడెం కొత్త వీధి మండలంలోని రీసర్వే జరిగిన ఆరు గ్రామాల రైతులకు కొత్త పట్టాదార్ పాసుపుస్తకాలు జారీ చేయనున్నట్లు గూడెం కొత్త వీధి తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు తెలిపారు.ఈ కార్యక్రమం ఈ నెల 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సంబంధిత గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.మండల పరిధిలోని కంపుమానుపాకలు,ఈతరొబ్బుల, బొడ్డుమానుపాకలు, నేలజర్త, డోకూలూరు, కొండవాడ గ్రామాలలో రీసర్వే పూర్తైన నేపథ్యంలో, గతంలో రైతులకు జారీ చేసిన పట్టాదార్ పాసుపుస్తకాల స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాసుపుస్తకాలను అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే పట్టాదారులు తప్పనిసరిగా స్వయంగా హాజరై, తమ వద్ద ఉన్న పాత పట్టాదార్ పాసుపుస్తకాన్ని సంబంధిత రెవెన్యూ అధికారికి అప్పగించి, కొత్త పట్టాదార్ పాసుపుస్తకాన్ని స్వీకరించాలని తహసీల్దార్ సూచించారు.




# బెహరా భాస్కరరావు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు



★ ఘనంగా జనసేన శుభాకాంక్షల కార్యక్రమం

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 1 :** స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిసి జనసేన పార్టీ సీనియర్ నాయకులు బెహరా భాస్కరరావు నివాసంలో నూతన సంవత్సర శుభాకాంక్షల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి పూలమాలలు, సాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి బెహరా భాస్కరరావు మాట్లాడారు. 91, 92వ వార్డుల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమపై ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో 91, 92 వార్డుల అభివృద్ధే లక్ష్యంగా మరింత బాధ్యతతో పనిచేస్తానని, మౌలిక వసతులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. జనసేన పార్టీ ఆశయాలను ప్రజలలోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు అందరి సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురళీకృష్ణ, కర్రి అప్పలస్వామి, కంపర కోటేశ్వరరావు, ధవళ గోపాల్, దేరేడ్ల సత్యనారాయణ రెడ్డి, గొంతిన నాగరాజు, బెహరా సత్యనారాయణ, ఊటపల్లి గోవిందు, గొడ్డు నాగరాజు, బలిరెడ్డి శ్రీను, అక్కిరెడ్డి నాగరాజు, గొంతెన శ్రీను, షేక్ వల్లి, బురెడ్డి గోపి, నాగూర్, ప్రకాష్, కనకరాజు, అప్పలరాజు, బండారు శ్రీను, గోల్కొండ శ్రీను, ధవళ మోహన్, జగదీష్, సురేష్, మనోహర్, టి ఎస్ ఆర్ గోవిందు, ఇ వి రమణ, రాపర్తి అప్పారావు, భీమయ్య, ఎద్దు దేవుళ్ళు, జనార్ధన్, శివాజీ, సీరపు రెడ్డి, తెలుగుల రమేష్, సీరపు శంకరరావు, దుర్గేష్, రాజు, కడిమి రామకృష్ణ, మార్కండేయ రాజశేఖర్, గంగరాజు, శేఖర్, రవి, భాస్కరరావు, పులమరశెట్టి శ్రీను, రాళ్ల బండి నాగేశ్వరరావు, రాజస్థాన్ రాజు, నాయుడు, టి రాము, నీలకంఠం, అట్ట శంకర్, రమణ, వెంకట్రావు, శివ, ముత్యాలు, అంగటి రాజు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

అలాగే వివిధ అనుబంధ సంస్థలకు చెందిన మహిళలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ నూతన సంవత్సర కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో స్నేహపూర్వకంగా కొనసాగి, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# ఎమ్మెల్యే వంశీకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బెహరా



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 1:** జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ని జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సరం మరింత విజయవంతంగా, ప్రజాసేవలో మరిన్ని మైలురాళ్లు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు షేక్ వల్లి, ఇల్లపు సురేష్, అట్ట శంకర్, నరేష్తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన ప్రజా కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చ జరిగింది.

వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు సాగుతుందని, ప్రతి కార్యకర్త సహకారంతో విశాఖ దక్షిణ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యత, ఉత్సాహం స్పష్టంగా కనిపించింది.

# డాక్టర్ వంపూరు గంగులయ్యకు జనసేన నేతల నూతన సంవత్సర శుభాకాంక్షలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి1**:అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు అరకు పార్లమెంట్పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇన్‌చార్జి, జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్యను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.డాక్టర్ వంపూరు గంగులయ్యను కలిసిన వారిలో అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, జీకే వీధి జనసేన పార్టీ అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, జనసేన పార్టీ నేతలు గబులంగి గణేష్, ఊలం ఈశ్వరరావు, సుర్ల వీరేంద్ర కుమార్, గాజుల శ్రీను, కూడా రామకృష్ణ, జయరాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నూతన సంవత్సరం ప్రజలకు శుభఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# నిరుపేద పిల్లలకు మన్యపుత్ర యువజన సంఘం సాయం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 1:** మన్యపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలకు దుస్తులు, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రింతాడ పంచాయతీ పరిధిలోని ఇంద్రనగర్ కొత్తూరు గ్రామానికి చెందిన నిరుపేద ఇద్దరు చిన్నారులకు సంఘ అధ్యక్షుడు సోమేశ్ కుమార్ (ఉప సర్పంచ్), సంఘ కార్యదర్శి రాజేష్ కుమార్ (పెసా కార్యదర్శి), సీపీఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు ఆర్థిక సహకారంతో గురువారం ఈ సాయం అందజేశారు.గ్రామానికి చెందిన పాంగిరాజు దంపతులు ఉపాధి కోసం బాపట్ల జిల్లా చిన్నగంజం ప్రాంతంలో రొయ్యల చెరువుల్లో పని చేస్తున్నారు. వీరికి ఐదుగురు సంతానం ఉండగా, ఉపాధి సమస్యల కారణంగా ఇద్దరు చిన్నారులను అమ్మమ్మ ముక్త సంరక్షణలో వదిలి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న మన్యపుత్ర యువజన సంఘం స్పందించి, చిన్నారులకు దుస్తులతో పాటు నిత్యవసర సరుకులను అందజేసింది.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, ఈ పిల్లలకు తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి ప్రాథమిక ధ్రువపత్రాలు లేవని తెలిపారు. జిల్లా యంత్రాంగం స్పందించి, పిల్లలకు అవసరమైన ధ్రువపత్రాలు మంజూరు చేసి వారి విద్యాభ్యాసానికి అన్ని విధాలా సహకరించాలని అల్లూరి జిల్లా కలెక్టర్‌తో పాటు శిశు సంరక్షణ శాఖ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి రాజేష్ కుమార్, సీపీఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు, సంఘ సభ్యులు శివాజీ, చంద్రశేఖర్, పిల్లల బంధువులు అమ్మమ్మ ముక్త తదితరులు పాల్గొన్నారు.

# మానవహక్కుల న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ సేవలు యువతకు ఆదర్శం

* మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు ప్రశంసలు




**శృంగవరపుకోట, పెన్ పవర్, జనవరి 1 :** యువత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, సానుకూల దృక్పథంతో ముందుకు సాగితే వారి భవిష్యత్తు స్వర్ణమయమవుతుందని శృంగవరపుకోట పట్టణానికి చెందిన మానవ హక్కుల న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ అన్నారు. భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మై భారత్ ద్వారా విశాఖపట్నం గీతం విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న 17వ ట్రైబల్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం 202526 సదస్సులో ఆయన విశిష్ఠ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ యువత అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామాజిక బాధ్యతను గుర్తించి సేవా దృక్పథంతో పనిచేస్తే వ్యక్తిగత విజయంతో పాటు దేశాభివృద్ధికి కూడా దోహదపడతారని తెలిపారు.

రెండు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, మానవ హక్కుల పరిరక్షణ వంటి అనేక రంగాల్లో బొబ్బిలి రామకృష్ణ చేస్తున్న సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం అభినందనీయమని పేర్కొంటూ ఈ సందర్భంగా రామకృష్ణకు జ్ఞాపికను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో జి.ఎస్.టి. కస్టమ్స్ కమిషనర్ మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇండైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అదనపు డైరెక్టర్ జనరల్ రవికిరణ్ ఎదెరా, యువజన శాఖ రిసోర్స్ పర్సన్ రాం ప్రసాద్ తదితరులు పాల్గొని బొబ్బిలి రామకృష్ణను అభినందించారు. యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహ పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ ట్రైబల్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చిన గిరిజన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని, జాతీయ సమైక్యత, సాంస్కృతిక పరస్పర అవగాహనపై అవగాహన పొందారు. కార్యక్రమం యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యతను మరింత బలోపేతం చేసిందని నిర్వాహకులు తెలిపారు.

## దొడ్డి కిరణ్, లక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 1 :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విశాఖ జిల్లా వైఎస్సీపీ స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రటరీ దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 89వ వార్డు వైఎస్సీపీ వార్డ్ ప్రెసిడెంట్ దొడ్డి లక్ష్మితో కలిసి అభిమానులు, పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరికీ శుభప్రదంగా ఉండాలని, యువత సమాజ అభివృద్ధిలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వార్డు యూత్ ప్రెసిడెంట్ కె. మురళి, తులసి, కంపారి రామకృష్ణ, భవాని, ఇంటి అప్పారావు, ఆటో లక్ష్మి, రవణమ్మ, శ్రీను, అర్జున్ రావు, వర్మ విజయ్, ఉమా తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుక ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

## విశాఖ రేంజ్ ఐజీగా బాధ్యతలు చేపట్టిన గోపినాథ్ జట్టి

* ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
* శుభాకాంక్షలు తెలిపిన రేంజ్ ఎస్పీలు




**విశాఖపట్నం, పెన్ పవర్, జనవరి 1:** విశాఖపట్నం రేంజ్ డీఐజీగా విధులు నిర్వహిస్తూ ఇటీవల పదోన్నతి పొందిన గోపినాథ్ జట్టి గురువారం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ)గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విశాఖ రేంజ్ పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఐజీ గోపినాథ్ జట్టి పోలీసు అధికారులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని సిబ్బందితో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా రేంజ్ పరిధిలోని వివిధ జిల్లాల ఎస్పీలు ఐజీ గారిని మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కలను అందజేసి, నూతన సంవత్సరం మరియు పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన వారిలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర్ రెడ్డి, మన్యం పార్వతిపురం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తో పాటు రేంజ్ పరిధిలోని డీఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం రేంజ్ పోలీసు కార్యాలయంలో ఐజీ కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది, క్యాంపు కార్యాలయ సిబ్బంది, ఇతర శాఖల ప్రతినిధులు ఐజీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఐజీ గోపినాథ్ జట్టి, నూతన సంవత్సరంలో రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవ చేయాలని సిబ్బందిని కోరారు. విశాఖ రేంజ్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## గణబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ దాడి రమేష్



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 1 :** పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబుకి నూతన సంవత్సర శుభాకాంక్షలను 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్‌తో పాటు ఆయా వార్డు టీడీపీ నాయకులు ఘనంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు గణబాబుని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన టీడీపీ నాయకులు, ప్రజా సమస్యల పరిష్కారంలో గణబాబు నాయకత్వం ప్రశంసనీయమని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే సేవలు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. రానున్న నూతన సంవత్సరంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు






* కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా
* విశాఖ కమిషనర్, రేంజ్ ఐజీని కలిసిన జిల్లా ఎస్పీ
* ఉన్నతాధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 1 :** స్థానికఅనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హాజరై కేక్ కట్ చేసి, పోలీసు అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జిల్లాలోని వివిధ సబ్ డివిజన్ల అధికారులు ఎం.శ్రావణి, పి. శ్రీనివాసరావు, వి.విష్ణు స్వరూప్, డీఎస్పీలు జి.ఆర్.ఆర్.మోహన్, బి.మోహనరావు, ఈ. శ్రీనివాసులు, ట్రైనీ డీఎస్పీ కృష్ణ చైతన్య తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి జిల్లా ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్సైలు కూడా పోలీసు కార్యాలయానికి చేరుకుని ఉన్నతాధికారులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో సిబ్బందిలో ఉత్సాహం, ఆనందం వెల్లివిరిసింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టి నూతన సంవత్సర ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జిల్లా పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసం, మన్ననలు పొందాలని సూచించారు.

నూతన సంవత్సరం సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా విశాఖపట్నంలో నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రతా బాగ్చిని మరియు విశాఖ రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టిని వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి మొక్కలను (సాప్లింగ్స్) అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో పోలీసు శాఖ పనితీరు, ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై సానుకూల చర్చ జరిగినట్లు సమాచారం.

## కలెక్టరేట్‌లో నూతన సంవత్సరానికి శుభారంభం



### పారదర్శక పాలన, ప్రజాసేవలే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 01 :** నూతన సంవత్సరం సందర్భంగా విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఘనంగా వేడుక లు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హ రేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మ యూర్ అశోక్ కలెక్టరేట్ సిబ్బందితో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026 సంవత్సరం విశాఖ జిల్లా అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మరింత నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించా లని సూచించారు. బాధ్యతాయుత పాలన, పారదర్శకత, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.వేడుకల్లో ప్రత్యేక ఉప కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికా రులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజే శారు. అనంతరం కేక్ కట్ చేసి ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు ముగిశాయి. అదేవి ధంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్‌ను పలువురు ఉన్నతాధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాల కు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు అందించడంతో పాటు సంజీవని నిధికి చెక్కులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, వీఎంఆర్డీఏ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పలు సంస్థల ప్రతినిధు లు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పశ్చిమ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**విశాఖ పశ్చిమ, ఎన్ పవర్, జనవరి 1 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం, గోపాలపట్నంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ వేడుకలలో కూటమి నాయకులు, వార్డ్ కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని న్యూ ఇయర్ కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించారు. కార్యాలయ ప్రాంగణం నూతన సంవత్సర శుభాకాంక్షలతో మార్మోగింది.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని, రాబోయే కాలంలో మరింత బాధ్యతతో ప్రజాసేవ కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, ఐక్యతను మరింత బలపరిచిందని పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. నూతన సంవత్సర వేడుకలు విజయవంతంగా ముగియడంతో కార్యక్రమం ఆనందోత్సాహాలతో కొనసాగింది.

## పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్లను కలిసిన బెహరా భాస్కరరావు



**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 1 :** స్థానిక పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుని జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు, ఎమ్మెల్యే రమేష్ బాబుని కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే పాత్ర ప్రశంసనీయమని, పెందుర్తి నియోజకవర్గ అభివృద్ధికి వారు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

ఈ సమావేశంలో జనసేన పార్టీకి చెందిన నాయకులు షేక్ వల్లి, ఇల్లపు సురేష్, అట్టా శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు కూడా హాజరై, ప్రజల సంక్షేమం కోసం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరాన్ని చర్చించారు. ముఖ్యంగా రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధి, యువత ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై సానుకూలంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఎమ్మెల్యే రమేష్ బాబు కూడా జనసేన నాయకుల శుభాకాంక్షలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

## ఘనంగా మళ్ళ విజయప్రసాద్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 1 :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సీతమ్మధార మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మళ్ళ విజయప్రసాద్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ పరిశీలకులు సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నూతన సంవత్సర వేడుకలు స్నేహపూర్వక వాతావరణంలో, ఆనందోత్సాహాల నడుమ సాగాయి.

ఈ సందర్భంగా మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ప్రజల ఆశీర్వాదాలతో పాటు పార్టీ బలాన్ని మరింత పెంచుతూ సమాజ సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు పార్టీ పరిశీలకులు, రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వార్డు కమిటీ సభ్యులు, వార్డు అనుబంధ విభాగాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ నూతన సంవత్సర వేడుకలు పార్టీ ఐక్యతను, నాయకత్వంపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించాయని పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.

# ఆనందపురంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## ప్రజల మధ్యే సంబరాలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మజ్జి శ్రీనివాసరావు, సిరమ్మ



**భీమిలి, పెన్ పవర్, జనవరి 01 :**కొత్త ఆశలు, నూతన ఉత్సాహంతో భీమిలి నియోజకవర్గం ఆనందపురంలోని పార్టీ కార్యాల యం నూతన సంవత్సర వేడుకలకు కేంద్రంగా నిలిచింది. గురువారం ఉదయం నుంచే పార్టీ కార్యాలయం ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులతో కిటకిటలాడింది. ఉమ్మడి విజ యనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సా ర్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజక వర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను ఆయన కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు.

జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తరలివచ్చి చిన్న శ్రీను గారికి, సిరమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయ ఆవ రణంతా పండుగ వాతావరణంతో కళకళలాడిం ది. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ పరిధిలోని పార్టీ ఎస్సీఈసీ సభ్యులు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు, మండలడివిజన్ పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కార్పొరేటర్లు, జిల్లా మరియు నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా ప్రజా ప్రతినిధులు, సోషల్ మీడియా కార్యకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు సహా వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ చిన్న శ్రీను గారు, సిరమ్మ స్వయంగా అభివాదం చేస్తూ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలి యజేయడం విశేషంగా నిలిచింది. ప్రజలతో కలిసి జరుపుకున్న ఈ వేడుకలు ఆనందపురం లో ప్రత్యేక ఆకర్షణగా మారాయి.

## "ఏపీటీఎఫ్ కొత్త సంవత్సరం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ"



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి1:**నూతన సంవత్సర సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) జీ.కె. వీధి మండల సభ్యులు విద్యాశాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో మండల విద్యాశాఖ అధికారి-1 డి. గోవింద్ పడాల్ , మండల విద్యాశాఖ అధికారి-2 కె. రామన్న, మాజి మండల విద్యాశాఖ అధికారి-1 (ప్రస్తుత జీహెచ్ఎస్ పెదవలస హెడ్ మాస్టర్) టీ. సత్యనారాయణకి శుభాకాంక్షలు తెలియజేసి, వారి చేతుల మీదుగా ఏపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జీ.కె. వీధి మండల అధ్యక్షులు కె. పెద్దబ్బాయ్, ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు ఎస్. రాజేశ్వరి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఏపీటీఎఫ్ నేతలు ఉపాధ్యాయుల ప్రోత్సాహం మరియు విద్యార్థుల సంక్షేమం కోసం అన్ని విధాలా కృషి కొనసాగిస్తామన్నారు.

## స్పీకర్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు

★ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సీఎం రమేష్



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 01) :**నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నివాసం గురువారం ఉదయం నుండి జనసంద్రంగా మారింది. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్పీకర్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు ప్రముఖులు, అధికారులు తరలివచ్చారు. ముఖ్యంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం. రమేష్, స్పీకర్ అయ్యన్నపాత్రుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన స్పీకర్ కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరువురు కాసేపు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. మరోవైపు, ఉదయం నుంచే వివిధ శాఖలకు చెందిన అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు స్పీకర్ నివాసానికి చేరుకున్నారు. వీరిలో అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, జడ్పీటీసీ సుకల రమణమ్మతో పాటు, అధికారులు జడ్పీ సీఈవో నారాయణమూర్తి, ఆర్డీవో వి.వి. రమణ, డీఎస్పీ శ్రీనివాసరావు, నర్సీపట్నం తహసీల్దార్ రామారావు తదితరులు స్పీకర్ ను కలిసి ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు మరియు సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ అభిమాన నేత ఆశీస్సులు తీసుకున్నారు. సందర్శకుల రాకతో స్పీకర్ నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది.

## 31వసారి రక్తదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్న సీఐ సుధాకర్..



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 1:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ 31వ సారి రక్తదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి 90 రోజులు దాటిన తర్వాత స్వచ్ఛందంగా వచ్చి రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేస్తూ అనేకమంది ప్రాణాలను కాపాడారు. వృత్తిలోనే కాక సేవా దృక్పథంతో ప్రాణాపాయంలో ఉన్న అనేక మందికి ప్రాణాలు కాపాడే విధంగా తన రక్తాన్ని అందించి తన సేవా దాతృత్వాన్ని చాటుకోవడంపై గిరిజన ప్రజలు రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ బృందం సీఐ సుధాకర్ సేవాలను ప్రశంసించారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న పోలీస్ శాఖ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు తమ ఉద్యోగ వృత్తి సేవలతో పాటు ప్రజల సేవకు ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వెయ్యాలని ఆకాంక్షిస్తున్నారు. సీఐ సుధాకర్ ను స్ఫూర్తిగా తీసుకొని అధికారులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని 31వ సారి రక్త దానం చేసిన సీఐ సుధాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే వెలగపూడి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

13 వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు



**విశాఖ తూర్పు,పెన్ పవర్,జనవరి 01:** నూతన సంవత్సర స్వాగతం పలుకుతూ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకు కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేన 13వ వార్డు కార్పొరేటర్ తెల్ల సునీత సత్యనారాయణ. వార్డ్ అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు,ఆధ్వర్యంలో వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, కిల్లంశెట్టి శ్రీనివాసరావు, వడిసెల శ్రీను. పట్టా నూకరాజు నాయకులు గుంజా శ్రీను,డోల భవిరిడు,కాశి,నూర్జహాన్, లాలు,జ్యోతి,మాసా బత్తుల శ్రీను,సూర్యనారాయణ, కల్లూరి వెంకటేష్,టంకాల కేశవ్, రొక్కం నరేష్, తురకపూడి మోహన్ కృష్ణ, యల్లమిల్లి రామకృష్ణ,రెడ్డి రాజు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అధికారుల జవాబుదారీ సేవలే ప్రభుత్వానికి బలమైన గుర్తింపు



నూతన సంవత్సరం వేడుకల్లో ప్రభుత్వ విప్ డా. వేపాడ చిరంజీవిరావు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 01 :**ఉత్తరాంధ్రలో ప్రభుత్వ శాఖల అధికారులు జవాబుదారీతనంతో, ప్రజలకు సేవాభావంతో పనిచేస్తే ప్రభుత్వానికి మరింత మంచి పేరు వస్తుందని శాసన మండలి ప్రభుత్వ విప్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ డా. వేపాడ చిరంజీవిరావు పేర్కొన్నారు. సమస్యలు పైస్థాయికి వెళ్లకుండానే అధికారుల స్థాయిలోనే శాతం వందకు వంద పరిష్కారం కావాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని ఆయన స్పష్టం చేశారు.

విశాఖపట్నంలో గురువారం ప్రభుత్వ విప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమంలో డా. వేపాడ చిరంజీవిరావు పాల్గొని ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పట్టభద్రు లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్త లు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపా ధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాక ముందే వాటిని గుర్తించి పరిష్కరించేలా యం త్రాంగం చురుగ్గా స్పందించాలని సూచించారు. ముఖ్యంగా విద్యా శాఖతో పాటు ఇతర ప్రభు త్వ విభాగాలు గత ఏడాది చూపిన పనితీరు అభినందనీయమని పేర్కొంటూ, అదే స్ఫూర్తితో 2026 సంవత్సరంలో మరింత పారదర్శకత, బాధ్యతతో పనిచేయాలని కోరారు. ప్రజలకు లేదా ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాల విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేందుకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలకు సంబంధించిన నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను డా. వేపాడ చిరంజీవిరావు ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో రీజనల్ జాయిం ట్ డైరెక్టర్ బి. విజయభాస్కర్, జిల్లా విద్యా శాఖాధికారి ఎన్. ప్రేమకుమార్ ఆధ్వర్యంలో ఏపీసీ జె. చంద్రశేఖరరావు, డిప్యూటీ ఈఓ ఎ. సోమేశ్వరరావు, ఈఈ నరసింగరావుతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పలువురు మం డల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యా యులు పాల్గొని ప్రభుత్వ విప్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అలాగే ఎపిటిఎఫ్, పి.ఆర్.టి.యు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్, వి.ఎస్. కృష్ణా కళాశాల ప్రతినిధులు, ఆంధ్రా యూనివర్సిటీ అధ్యాప కులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధులు, స్టూడెంట్ యూనియన్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనను అభినందించారు. తనపై నమ్మకంతో వస్తున్న పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్న అన్ని శాఖల అధికారులకు ఈ సందర్భంగా డా. వేపాడ చిరంజీవిరావు కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టి కృషితో ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్ప డుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురా వాలని ఆయన పిలుపునిచ్చారు.

## తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 01 :**తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిని దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. బుధవారం ఆయన స్వామివారి ప్రత్యేక దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు. దర్శనం అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, భూ లోక వైకుంఠమైన తిరుమలలో శ్రీవారిని దర్శిం చుకోవడం సామాన్య విషయం కాదని, అది స్వామివారి అనుగ్రహంతోనే సాధ్యమవుతుం దని పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించి నట్లు తెలిపారు. అలాగే ప్రజానేత వైఎస్ జగ న్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖశాంతు లతో ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలు కోరుకునే విధంగా మళ్లీ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందించేలా శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులు కలగాలని ప్రార్థించినట్లు వాసుపల్లి తెలిపారు.

ఈ దర్శన కార్యక్రమంలో ఆయన సతీమణి సహా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పాలన ప్రజలకు మరింత చేరువ కావాలి



★ జీవీఎంసీ మధురవాడ జోనల్ కార్యాలయం ప్రారంభం

★ జోన్ల పునర్విభజనతో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు వేగం

★ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**భిమిలి, పెన్ పవర్, జనవరి 01 :**ప్రజలకు పాలనను మరింత సమీపానికి తీసు కురావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం జీవీ ఎంసీలో జోన్ల సంఖ్యను పెంచిందని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గురువారం మధురవాడలో నూతనం గా ఏర్పాటు చేసిన జీవీఎంసీ జోన్2 కార్యా లయాన్ని 'మధురవాడ జోన్'గా ఆయన స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడు తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు ఆదేశాల మేరకు పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని జీవీఎంసీలో గతంలో ఉన్న 8 జోన్లను 10 జోన్లుగా పున ర్వ్యవస్థీకరించినట్లు తెలిపారు. జనవరి 1వ తేదీ నుంచి నూతన జోన్లు అధికారికంగా అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. ఈ జోన్ల పునర్విభజన వల్ల ప్రజలుఅధికారుల మధ్య దూరం తగ్గి, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు వేగంగా అమలవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మధురవాడ జోన్ పరిధిలో 5, 6, 7, 8, 98 వార్డులు ఉంటాయని, నూతన జోనల్ కమిషనర్‌గా అయ్యప్ప నాయు డు బాధ్యతలు స్వీకరించారని వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి పంచకర్ల సందీప్, చిక్కాల విజయబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, వాంద్రాశి అప్పలరాజు, కార్పొరే టర్లు మొల్లి హేమలత, నోడగల అప్పారావు, 5, 6, 7, 8 వార్డుల అధ్యక్షులు నాగోతి సత్యనా రాయణ, జపాన్ గరే గురునాథ్, కానూరు అచ్యుత్ రావు, సిహెచ్ సన్యాసిరావు, జిల్లా నాయకులు దొరబాబు, కార్యదర్శి జానకిరామ్, బీసీ డైరెక్టర్లు మామిడి దుర్గారావు, నాగోతి సూర్యప్రకాష్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, జీవీఎంసీ అధికారులు, హెచ్ఓ డీలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉత్తర నియోజకవర్గంలో నూతన నార్త్ జోన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



**ఉత్తర పెన్ పవర్ జనవరి 1:** నూతనంగా ఏర్పాటు చేసిన నార్త్ జోన్ కార్యాలయాన్ని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్గర్ జోనల్ కమిషనర్ రాము స్థానిక కార్పొరేటర్లు వెంకటరమణ కామేశ్వరి,లీలావతి శ్యామల దీపిక పాల్గొన్నారు.

నగర పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో నూతన నార్త్ జోన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 14, 24, 25, 26 వార్డులను నూతనంగా నార్త్ జోన్ కార్యాలయ పరిధిలోకి తీసుకువచ్చారు.

ప్రజలకు మరింత సమీపంగా పరిపాలనా సేవలు అందించే దిశగా ఏర్పాటు చేసిన ఈ నూతన కార్యాలయాన్ని ఈరోజు అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోమవారం చామగడ్డలో రెండు బ్రిడ్జిలకు శంకుస్థాపన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీకి చెందిన చామగెడ్డ గ్రామంలో రెండు బీడ్జిలు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఈ సోమవారం (05/01/2026) ఉదయం 10 గంటలకు నిర్వహించటం జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు పొత్తురు కొండలరావు ఒక ప్రకటనలు తెలిపారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు కోయం బాలరాజు, బిజెపి మండల అధ్యక్షులు కాకూరు శేఖర్ లతో కలసి ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ వంతెనల కోసం ప్రభుత్వం ట్రైబల్ వెల్ఫర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా నిధులు విడుదల చేసి మంజూరు చేశారు అని అన్నారు. కార్యక్రమంలో కూటమి మండల, పార్టీ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేయనున్నారు. అంతేకాక, ఇంజనీరింగ్ అధికారులు, మండల పరిషత్ ఎంపిడిఓ, మండల కూటమి నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, వార్డు మెంబర్లు, మహిళా కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా నిర్వాహణకు తోడ్పడాలని కోరారు.

# శ్రీ వైకుంఠ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆంగ్ల నూతన సంవత్సర పరిష్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అలంకరణ



**గాజువాక:పెన్ పవర్ ,జనవరి 01** జీవీఎంసీ 65 వార్డు బానోజీ తోట గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసంలో భాగముగా ఈరోజు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు భక్తులకు యావన్మంది ప్రజానీకానికి ఆలయ కమిటీ ద్వారా శుభాకాంక్షలు తెలుపుతూ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ విశేష పూజలు అర్చనలు జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు

# కొత్త సంవత్సరం ప్రజల ఇంట వెలుగులు నింపాలి..

* రాష్ట్ర ఖాదీ,పరిశ్రమల వైస్ చైర్మన్ కన్నబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 1:**కొత్త సంవత్సరంలో నియోజకవర్గంలోని ప్రజల ఇంట వెలుగులు నింపాలని రాష్ట్ర ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు అన్నారు. ప్రత్తిపాడులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.కన్నబాబు ఇంటి వద్ద నియోజకవర్గంలోని కూటమి నాయకులు, ప్రముఖులు, ఉద్యోగులు, టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కన్నబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో పనిచేస్తున్నామన్నారు. అలాగే తాను వైస్ చైర్మన్ గా ఉన్న గ్రామీణ పరిశ్రమల బోర్డులో యువతకు స్వయం ఉపాధి పొందేందుకు గ్రామీణ పరిశ్రమలు స్థాపించేందుకు కృషి చేస్తానన్నారు. కొత్త సంవత్సరంలో యువత స్వయం ఉపాధి పొందేందుకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన కోరారు. అనంతరం కూటమి నాయకులు, శ్రేణులు, ఉద్యోగుల తదితరులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనకు కొత్త సంవత్సరంలో శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి కన్నబాబు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వేడుకల్లో సర్పంచులు అమరాది వెంకట్రావు, టి. సుబ్బారావు, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, వనపర్తి నాగేశ్వరరావు, రొంగల సత్తిబాబు, పంది దొరబాబు, సొసైటీ డైరెక్టర్ మదినే వెంకన్న దొర,ఎంపీడీవో కుమార్ బాబు, ఏపీవో కుమార్ స్వామి, ఏపిఎం జి శ్రీనివాసరావు, వెలుగు సిసిలు వెంకట్ సత్యప్రసాద్, నూకరత్నం, డ్వాక్రా యానిమేటర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు, టిడిపి శ్రేణులు పోలిశెట్టి శ్రీను, పల్లా గోపి, మిరియాల శ్రీను, మదినే స్వామి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎ. వి.రమణ అధిక సంఖ్యలో కన్నబాబు అభిమానులు ఉన్నారు.?

# జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారిని ఎంపీ,ఎమ్మెల్యే,మాజీఎమ్మెల్యేలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

* మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ, సర్పంచులు



**చింతపల్లి పెన్ పవర్ జనవరి1:-** చింతపల్లి ఎంపీపీ

కొరాబు అనుష దేవి, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పాడేరు శాసన సభ్యులు, మత్స్యరాస విశ్వేశ్వరరాజు, అరుకు ఎంపీ గుమ్మా తనూజ రాణి, జిల్లా కలెక్టర్, దినేష్ కుమార్,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి, పాడేరు మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి లను కలసి శుభాకాంక్షలు తెలిపారు. మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలం చౌడుపల్లి ఎంపీటీసీ మీనా కుమారి, చౌడుపల్లి సర్పంచ్, కో ఆప్షన్ సభ్యులు నాజర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన నూతన సంవత్సరం2026 సంబరాలు

మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటెత్తిన అధికారులు, కూటమి శ్రేణులు



**రామచంద్రపురం, పెన్ పవర్, జనవరి 1:**నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామచంద్రపురంలోని లలితా నగర్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి భారీ సంఖ్యలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు తరలివచ్చారు.

ఉదయం నుంచే లలితా నగర్ గ్రౌండ్స్ జనసంద్రంగా మారగా, మంత్రి వాసంశెట్టి సుభాష్, వాసంశెట్టి సత్యంలు హాజరైన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ శుభాకాంక్షలు స్వీకరించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు, అధికారుల కోసం మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ప్రేమపూర్వకంగా భారీ విందు (లంచ్) ఏర్పాటు చేయగా, వారి ఆప్యాయతకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రామచంద్రపురం ఆర్డీఓ అఖిల, డీఎస్పీ రఘువీర్, అమలాపురం ఆర్డీఓ, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకల్లో జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, కాజులూరు మండల టీడీపీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి, శలపాక సాగునీటి సంఘం అధ్యక్షులు తాడి రామారెడ్డి,మాధవరపు దొరబాబు,దేగల సత్యనారాయణమూర్తి, అంగర కృష్ణ,ఎస్ .ధనరాజు,అంగర శ్రీను, సలాది సాయిబాబు, కొల్లు వెంకటేశ్వరరావు,కొల్లు హనుమంతు, కోట తాతబ్బాయి, బొండా వెంకట నరసింహ నాయుడు, బొండా వెంకన్న, మేడిశెట్టి రవికుమార్, చందమామ వాసు, సలాది నాయుడు, కంచుమర్తి బాబురావు, గరికపాటి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, కవల నానాజీ, క్లస్టర్, బూత్, గ్రామ కమిటీల అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, డీసీలు, ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భారీగా పాల్గొని మంత్రి సుభాష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# న్యూ ఇయర్ సందర్భంగా వికలాంగులకు ఫ్రూట్స్, స్వీట్లు పంపిణీ



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 01;**మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, మురళీకృష్ణ సంస్థల అధినేత, నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు గురువారం వికలాంగులకు ఫ్రూట్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే ఆయనకు వారంతా నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలతో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని ఆయన ఆకాంక్షించారు. మీకు ఏ అవసరం వచ్చిన తన తలుపు తట్ట వచ్చునని ఆయన సూచించారు. అలాగే గ్రామ దేవత రావులమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం ప్రత్యేక దీక్ష చేపట్టి పనులు పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే తమ సహకారం అందించి ఈ నిర్మాణంలో పాలు పంచుకోవాలని ఆయన కోరారు.

# ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు



**కాకినాడ, పెన్ పవర్,జనవరి 01::**నూతన ఆంగ్ల సంవత్సరం2026 ప్రారంభాన్ని పురస్కరించుకుని కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆరాజేష్, కార్యదర్శి మోహన్, క్లబ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆరాజేష్, కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో సిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక, వృత్తి సంబంధిత కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నూతన సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా సిటీ ప్రెస్ క్లబ్ పేరిట ముద్రించిన కేలండర్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఆవిష్కరించామని, వాటిని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకొని అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిటీ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు సర్పంచ్ ఆధ్వర్యంలో



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 1:**నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో విలసిల్లాలని కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సరం సందర్భంగా కాట్రేనికోన ఆయన స్వగృహంలో గురువారం రాజకీయ ప్రముఖులు, అధికారులు,నాయకులు, కార్యకర్తలు,సామాన్య ప్రజలు వెల్లువలా తరలివచ్చి సర్పంచ్ సుధాకర్ ను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ సంతోషాన్ని అందించాలన్నారు. ప్రభుత్వ విప్ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి

నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సహకారంతో గ్రామ అభివృద్ధికి, తాను శాయాశక్తుల కృషి చేస్తానన్నారు,

# టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పసుపులేటి నాగమణి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి ఎంపీటీసీ మండలం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి గురువారం పాడేరులో మాజీ ఎమ్మెల్యే మరియు పాడేరు అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా నాగమణి గిడ్డి ఈశ్వరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలలో, ప్రజా సేవలో మరియు వ్యక్తిగతంగా కూడా సంపూర్ణ మద్దతు, ఆశీర్వాదాలు మాపై ఉంచాలని నాగమణి ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరికి కోరారు కోరారు.

# షారోన్ చర్చ్,బెయేర్సెబా చర్చీలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ గ్రామంలో గల షారోన్ మినిస్ట్రీస్,బెయేర్షెబా చర్చిలలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు.షారోన్ మినిస్ట్రీస్ చర్చిలో ఫాస్టర్ దుమంతి.సుందర్ కుమార్ బెయేర్షెబా చర్చి ఫాస్టర్ రెడ్డి.అబ్రహామ్ ఆధ్వర్యంలో ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటీవల దారకొండలో మృతి చెందిన కీ.శే నడిగట్ల.వెంకాయమ్మ యొక్క చిన్న కుమారుడు చంటి (చందు గ్రూప్ అఫ్ కంపెనీ ఎండి) డైరీలు,పేదలకు రగ్గులు వితరణ చేసారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ నడిగట్ల.రాజు,శాంతి కుమార్,పిల్లా.సత్యనారాయణ,మత్యరాజు మాస్టర్ పాల్గొన్నారు.

# కార్డ్ దారులకు గోధుమ పిండి పంపిణీని ప్రారంభించిన ఏం ఎల్ ఏ లు



**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 01** ప్రభుత్వం ఆదేశానుసారం స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు న్యూట్రీషియస్ చెక్కి ఆట పోషకములు కలిగిన గోధుమపిండి ని కార్డుదారులకు పంపిణీ ని ఘనం గా ప్రారంభించారు . సాయంత్రం నాలుగు గంటల నుండి చౌక దుకాణ డీలర్లు మీ వార్డుకు సంబంధించిన కార్పొరేటర్లు వార్డు ప్రెసిడెంట్లు మరియు సెక్రటరీ లకు గోధుమపిండి ఇనాగరేషన్ చేయవలెనని వారికి తెలిపి మీ షాపుకు సంబంధించిన కార్డుదారులకు కొందరికి వారితో పంపిణీ చేయించారు .

విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణ బాబు ఆదేశించిన విధంగా పశ్చిమ నియోజకవర్గం కి సంబంధించిన చౌక దుకాణ డీలర్లు వార్డ్ కార్పొరేటర్లు,ప్రెసిడెంట్,సెక్రటరీ లకు పోషకములు కలిగిన గోధుమ పిండిని ప్రభుత్వం ద్వారా కార్డుదారులకు సరఫరా చేయవలెనని అధికారుల ఆదేశాలతో రేషన్ డీలర్లు కార్డుదారులకు కొందరికి గోధుమపిండిని పంపిణీ ప్రారంభించడం తో కార్డ్ దారులు ఆనందం వ్యక్తం చేశారు .

తదుపరి మీరు కార్డుదారులకు సరఫరా నిరంతరాయంగా చేసుకొని వచ్చును...

# డాక్టర్ వంపూరు గంగయ్య కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ నాగమణి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి1:** రాష్ట్ర జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్యను గూడెం కొత్త వీధి ఎంపీటీసీ, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి పాడేరులో జనసేన పార్టీ కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు.

# మా ఏడుపులు పెడబొబ్బలే కాదు మా విజయగాథలూ వినండి.

**పూలేఅంబేద్కర్ ఆశయ సాధన సమితి**

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 1:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో గురు వారం పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలోస్వేచ్ఛసమానత్వంఆత్మగౌరవం కోసం కేవలం 500 మంది మహర్ సైనికులు 28,000 మంది పీష్వా సైన్యాన్ని ఎదుర్కొని చరిత్ర ను గుర్తు చేసుకుంటూ నినాదాలు చేశారు. పూలే అంబేద్కర్ ఫౌండర్ మంగం లక్ష్మణరావు మాట్లాడుతూ,
తరతరాలుగా దేశ సంపదను స్వాధీనం చేసుకుని అసమానతల రాజ్యాన్ని నిర్మించిన మనువాద పీష్వా పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటమే భీమా కోరేగావ్ విజయగాథ.1818 జనవరి 1న, మహారాష్ట్రలోని భీమా నది ఒడ్డున కోరేగావ్ వద్ద,
స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం కోసం,కనీసం నీరు, ఆహారం కూడా సరిగా లేని పరిస్థితుల్లో
కేవలం 500 మంది మహర్ సైనికులు,28,000 మంది క్రూరమైన పీష్వా సైన్యాన్ని ఎదుర్కొని,చరిత్ర సృష్టించారు.
సైన్యంలో చేర్చుకోకుండా, అణచివేత, దుర్మార్గ చట్టాలు, పశువులకన్నా హీనంగా చూసిన పీష్వా రాజ్యానికి వ్యతిరేకంగా బ్రిటీష్‌పీష్వా ఆధిపత్య పోరులో బ్రిటీష్ సైన్యంలో చేరిన మహర్




సైనికులు తమ ఆత్మగౌరవాన్ని తిరిగి సంపాదించుకున్న అమర విజయమే భీమా కోరేగావ్ యుద్ధం.ఇది ఓ యుద్ధం మాత్రమే కాదు అణచివేతకు వ్యతిరేకంగా లేచిన దళితుల ఆత్మగౌరవ విప్లవం అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పూలే అంబేద్కర్ ఆశయ ఆసాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ముద్రగడ ఇంట అంబరాన్ని అంటిన నూతన సంవత్సర వేడుకలు.

* వైసీపీ నాయకులు అభిమానులతో కిక్కిరిసిన ముద్రగడ స్వగృహం.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 1:** మాజీ మంత్రి, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ఇంట నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని గురువారం ప్రత్తిపాడు నియోజకవర్గంతోపాటు, పిఠాపురం, జగ్గంపేట నియోజకవర్గాల నుండే కాకుండా గత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి తమ అభిమాన నాయకుడు ముద్రగడకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు ముద్రగడ అభిమానులు భారీగా తరలి వచ్చి ముద్రగడ తో పాటు,ఆయన కుమారుడు ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబుకు పూల మాలలు,పూల బొకెలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ముద్రగడ అభిమానులు భారీగా కిర్లంపూడి తరలి రావడంతో ముద్రగడ స్వగృహం జనసంద్రంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ముద్రగడ అభిమానులు కిర్లంపూడి తరలి రావడంతో ముద్రగడ ఇంటి ఎదురుగా వున్న కిర్లంపూడి,సామర్లకోట ప్రధాన ఆర్ అండ్ బి రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది.దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా కిర్లంపూడి ఎస్సై,జి సతీష్ ఆధ్వర్యంలో కిర్లంపూడి పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ తమకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు ప్రత్తిపాడు నియోజకవర్గంతోపాటు జిల్లా నలుమూల నుండి వచ్చిన వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, తమ అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## జగ్గంపేటలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 1**: నూతన సంవత్సర వేడుకలు గురువారం జగ్గంపేటలో ఘనంగా జరిగాయి. రాజకీయ పార్టీల నాయకుల ఇళ్ల వద్ద కార్యకర్తల సందడి నెలకొంది. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయంలో జగ్గంపేట తహసీల్దార్ జెవిఆర్ రమేష్ కు డిటి పార్థసారథి, రీసర్వే డిటి నాగేశ్వరరావు, ఆర్ఐ నాయుడుబాబు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్చాలు అందజేసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే జగ్గంపేట ఎస్సై టి. రఘునాధరావుకు పోలీస్ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ కు సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## తామరాడ గ్రామంలో కనకదుర్గమ్మకు 11వ మహా కుంభాభిషేకం.

**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 1:**కిర్లంపూడి మండలం. తామరాడ గ్రామంలో ఎలానది తీరాన వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారికి గురువారం మహా కుంభాభిషేకం భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి ఘనంగా నిర్వహించారు. 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సుమారు 250 మంది మహిళలు కలశాలతో గ్రామ పురవీధులలో గుండా తప్పిడి గుళ్ళ,గరగలు, బుట్ట బొమ్మలు వివిధ వేషధారణతో అమ్మవారిని పల్లకి సేవలో ఊరంతా ఊరేగించారు.అనంతరం అమ్మవారికి మహా కుంభాభిషేకం నిర్వహించారు వేద పండితులు దేవరభొట్ల రాజా కుమారులు గరుడ మూర్తి, కృష్ణ ,కర్రి శ్రీనివాస్ రామాదేవి దంపతులచే వివిధ పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు రాక కోసం భారీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్బంగా ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తామరాడ, రామచంద్రపురం,గోనేడ,పాలెం తోపాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి



అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## పెన్ పవర్ పత్రిక నూతన క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం



**కొత్తపేట, పెన్ పవర్, జనవరి1;**దశాబ్దం పైగా సుమారు 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని విజయవంతంగా తన గమ్యాన్ని కొనసాగిస్తున్న పెన్ పవర్ పత్రిక ప్రజలకుప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ విశేష సేవలు అందిస్తోందని ఆలయ ఈ.వో. దారపురెడ్డి సురేష్ బాబు,మాజీ చైర్మన్ చింతం కృష్ణమోహన్ ప్రశంసించారు.మందపల్లిలో గురువారం నిర్వహించిన పెన్ పవర్ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమైందని, ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు కీలక బాధ్యత వహిస్తున్నాయన్నారు.ముఖ్యంగా శ్రీ మందేశ్వర స్వామి దేవాలయం,మందపల్లి సంబంధిత అంశాలను నిరంతరం ప్రచారం చేస్తూ పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా కథనాలు ప్రచురించడం
అభినందనీయమన్నారు.పత్రికలకు,జర్నలిస్టులకు స్వేచ్ఛ అత్యంత అవసరమని,ఎవరికి భయపడకుండా నిర్భయంగా,నిస్సంకోచంగా నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన బాధ్యత పాత్రికేయులపై ఉందని తెలిపారు.ప్రజల ఆదరాభిమానాలతో విశ్వసనీయమైన సమాచారాన్ని అందిస్తూ పత్రికా రంగంలో నూతన ఒరవడిని తీసుకొచ్చిన పత్రికగా పెన్ పవర్ నిలిచిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పత్రిక ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొని పెన్ పవర్ పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ బొల్లినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన స్టాలిన్ బాబు

**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 01:** కిమ్స్- సన్ షైన్ మరియు బొల్లినేని వైద్య సంస్థల అధినేత డాక్టర్ బొల్లినేని భాస్కర్ రావును వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు నేలపూడి స్టాలిన్ బాబు హైదరాబాదులోని కిమ్స్ ఆస్పత్రిలోని ఆయన చాంబర్లో మర్యాద పూర్వకం గా కలిసి జన్మదిన మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
తెలుగు రాష్ట్ర ప్రజలకు ఆయన అందిస్తున్న వైద్య సేవలను స్టాలిన్ బాబు ఈ సందర్భంగా కొనియాడారు. రాజమండ్రి బొల్లినేని ఆస్పత్రిలో అనేకమంది డాక్టర్ అంబేద్కర్ కోనసీమ నిరుపేదలకు గుండె సంబంధిత శస్త్ర చికిత్సలు నిర్వహించడం అభినందనీయం అని స్టాలిన్ బాబు అన్నారు.



## కాజులూరు మండలంలో జనవరి 2 నుంచి 9 వరకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

**రాజకీయ పార్టీ పేర్లు, లోగోలు తొలగించి ఏపీ ప్రభుత్వ ఎంబ్లమ్‌తో జారీ : తహశీల్దారు జి.ఆర్.ఠాగూర్**

**కాజులూరు, పెన్ పవర్, జనవరి 1:**ఏపీ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదారు పాసు బుక్స్ యాక్ట్1971, 6వ సర్వే నిబంధనల ప్రకారం భూహక్కు పత్రాల స్థానంలో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేయనున్నట్లు కాజులూరు తహశీల్దారు కార్యాలయం సర్క్యులర్ జారీ చేసింది. సీసీఎల్ఏ ఆదేశాల మేరకు జనవరి 2 నుంచి 9, 2026 వరకు కాజులూరు మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ గ్రామసభల ద్వారా ఈ కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు ఠాగూర్ తెలిపారు.రాజకీయ పార్టీల పేర్లు, లోగోలు తొలగించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంబ్లమ్‌తో ముద్రించిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను గ్రామసభలలో పంపిణీ చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా జనవరి 2నుంచి 09 వరకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహించాలి. ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను సంబంధిత పట్టాదారుల భూమి వివరాలతో సరిపోల్చి జాగ్రత్తగా తనిఖీ చేయాలని సూచించారు. లబ్దిదారుల బయోమెట్రిక్ ప్రామాణీకరణ (ఐరిస్ / ఫేషియల్) ద్వారా మాత్రమే కొత్త పాసు పుస్తకాలు పంపిణీ చేయాలని, ఇందుకు అవసరమైన పరికరాలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని తెలిపారు.పంపిణీ ప్రక్రియను వీఆర్ఓలు ఆన్లైన్ ఇ-కెవైసి అప్లికేషన్ ద్వారా నిర్వహించా ల్సి ఉండగా, లబ్దిదారుల నుంచి సరైన రసీదులు తీసుకుని ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పాత భూహక్కు పత్రాలను తప్పనిసరిగా తిరిగి సేకరించాలని పేర్కొన్నారు.పునఃసర్వే చేసిన గ్రామాలలో ఈ పంపిణీపై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు తదితర సంబంధిత వాటాదారులకు ముందుగానే షెడ్యూల్ తెలియజేయాలని తహశీల్దారు సూచించారు. కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

## విదేశీ భవన ముఖద్వారంతో బాబా ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

* ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ జనవరి 1:**నగరంలో నూతనంగా జెమినీ గ్రౌండ్లో విదేశీ భవన (పారన్ కంట్రీ ) ముఖ ద్వారంతో ఏర్పాటుచేసిన ఏర్పాటు బాబా ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఈనెల 5వ తేదీ నుంచి నగర ప్రజలను అలరించనున్నది. బుధవారం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎగ్జిబిషన్ జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ సంవత్సరం నూతన సంవత్సరంలో పండగ వాతావరణం లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను సందర్శించడం ద్వారా నగర ప్రజలకు దైనందిన జీవితంలో తట్టుకొని ఒత్తుడి లకతీతంగా ఆహ్లాదం కలిగిస్తోందన్నారు. ఎగ్జిబిషన్లో జయంట్ వీల్ , క్రొకోడైల్ , క్యాటర్ పిల్లర్, విదేశీ, స్వదేశీ వంటకాలు, ఫాన్సీ, ఫ్యాషన్, రోల్డ్ గోల్డ్, ఇత్తడి ఐటెంలు, మంచు ప్రపంచం( స్నో వరల్డ్) ఆహ్లాదకరమైన ప్రదర్శనలతో నగర ప్రజలను ఆకట్టుకుంటుందని పల వేరే పడిందా ఎగ్జిబిషన్ అధినేత సుధాకర్, శ్రీనివాసులు తెలిపారు.

## కొవ్వూరు టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**కొవ్వూరు, పెన్ పవర్, జనవరి 1:**కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. గురువారం కొవ్వూరులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు ప్రజలు, నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకించి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
అదే విధంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిసి, కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన సామాన్య ప్రజలు, మహిళలు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరితో ఎమ్మెల్యే ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 అందరికీ సత్ఫలితాలు ఇచ్చే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. కేంద్ర సహకారం, సీఎం, డిప్యూటీ సీఎంల నాయకత్వంలో 2026లో కూటమి ప్రభుత్వం మెరుగైన సేవలందిస్తుందని తెలిపారు. చేసే ప్రతి పనిలో అందరికీ విజయం చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. 2025 లో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో నూతన అధ్యాయానికి తెరతీసిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని తద్వారా కోట్లాదిమంది ప్రజలకు లబ్ధి చేకూర్చామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంతృప్త స్థాయిలో సంక్షేమ పథకాలు అందాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. ఈ ఏడాదిలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తాం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. 2047 నాటికి కేంద్రంలో వికసిత్ భారత్ ను, రాష్ట్రంలో స్వర్ణాంధ్రప్రదేశ్ ను సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి జెకెసి చైర్మన్ చేయూత.




**కూనవరం,పెన్ పవర్,జనవరి 1.**మండల కేంద్రంలో శివాలయం వీధి నందు నివసిస్తున్న వేములపల్లి రామారావు తాటాకు ఇల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం కావడంతో సర్వం కోల్పోయాడు. ఇల్లు దగ్ధం కావడంతో ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, దుస్తులతో కాలిపోవడంతో సర్వం కోల్పోయాడు.ఈ సంఘటనను జేకేసి ట్రస్ట్ చైర్మన్ జమల్ఖాన్ కు గ్రామ పెద్దలు చరవాణితో సమాచారాన్ని ఇవ్వడంతో బాధితుడైన వేములపల్లి రామారావు కుటుంబానికి హార్దిక సాయం 5వేలు నగదు,50 కేజీల బియ్యం,దుప్పట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్ యడవల్లి భాస్కర్, పోడియం అప్పారావు,చెలికాని ఉమామహేశ్వరరావు,తలగాని నాగరాజు,ట్రస్ట్ సభ్యులు ఎస్ కె షాజహాన్,సాల్మన్,రాజు పాల్గొన్నారు.

## పలువురు మంత్రులను కలిసిన చిన్న బాబు

**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 01;**శ్రీకాకుళం ఎంపీ,పౌర విమానయాన శాఖ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహ ననాయుడు,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడుని ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ అధినేత ఈదల చిన్నబాబు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంత్రుల స్వగృహాల వద్దకు చిన్నబాబు చేరుకుని వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ తమకు కేటాయించిన శాఖల నుంచి రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, ఈ కూటమి ప్రభుత్వంలో మన రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు పిఎం నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చాలా కృషి చేస్తున్నారని తెలిపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com